జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 4 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 6



# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 3, ప్రజా జ్యోతి:** స్థానిక ఆర్డిఓ కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి మూడు నెలలకు ఒకసారి తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈవీఎం గోడౌన్ ను

మిగతా 2 లో...



# దండకారణ్యంలో... తూటాల మోత

- బీజాపూర్ లో ఎన్ కౌంటర్
- పన్నెండుమంది మావోయిస్టుల మృతి
- ముగ్గురు జవాన్ల వీర మరణం
- ఇద్దరు జవాన్లకు గాయాలు
- పెద్ద మొత్తంలో ఆయుధాలను స్వాధీనం
- కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

**చర్ల, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి ):** ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో బుధవారం గంగాలూర్ ప్రాంతంలో భద్రతా దళాలకు నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి . దీనిలో భద్రతా దళాలు 12 మంది నక్సలైట్లను హతమార్చాయి. ఈ ఎన్ కౌంటర్ లో జిల్లా రిజర్వ్ గార్డ్ (డి ఆర్ జి ) కు చెందిన ముగ్గురు ధైర్యవంతులైన జవాన్లు – హెడ్ కానిస్టేబుల్ మోను వాడారి, కానిస్టేబుల్ దుకారు గొండే , జవాన్ రమేష్ సోడి అమరులయ్యారు. వీరితో పాటు, ఇద్దరు డి ఆర్ జి జవాన్లు గాయపడ్డారు.గాయపడిన జవాన్లు ఇద్దరూ చికిత్స పొందుతున్నారు ప్రమాదం నుండి బయటపడ్డారు.e బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ పి. ఈ సంఘటనను ధృవీకరించారు.బీజాపూర్–దంతేవాడ సరిహద్దు లోని పశ్చిమ బస్తర్ డివిజన్ ప్రాంతంలో డి ఆర్ జి , ఎస్ టి ఎఫ్ , కోబ్రా , సి ఆర్ పీ ఎఫ్ ల సంయుక్త బృందం సెర్చ్ ఆపరేషన్ లో ఉన్న సమయంలో

మిగతా 2 లో...



# కూలిన తాత్కాలిక వంట షెడ్ ...

- విద్యార్థుల జీవితాలు ప్రమాదంలోకి నెట్టిన నిర్లక్ష్యం
- పాఠశాల వంట షెడ్ కూలిపోవడంతో పెను ప్రమాదం తప్పింది
- శాశ్వత వంట షెడ్ నిర్మాణం కోరుతున్న స్థానికులు

**దమ్మపేట,డిసెంబరు 3,(ప్రజాజ్యోతి ):** దమ్మపేట మండల పరిధిలోని మందలపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ లో తాత్కాలికంగా ఉపయోగిస్తున్న వంట షెడ్ బుధవారం మధ్యాహ్నం అకస్మాత్తుగా కూలిపోయింది. మధ్యాహ్న భోజనం కోసం వంట జరుగుతున్న సమయంలో జరిగిన ఈ ప్రమాదం పెద్ద అపాయాన్ని తప్పించింది. షెడ్ కూలిన సమయంలో అక్కడే ఉన్న వంట మనుషులు, కొంతమంది విద్యార్థులు తృటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డారని స్కూల్ యాజమాన్యం తెలియజేశారు.పాఠశాలలో శాశ్వత వంట షెడ్ నిర్మాణం సక్రమంగా పూర్తికాకపోవడంతో, గత కొంతకాలంగా పాడైపోయిన సైకిల్ షెడ్ ను తాత్కాలిక వంట షెడ్ గా


మిగతా 2 లో...

# బాలికల హైస్కూల్లో పురుగుల అన్నం

- పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్



**చర్ల, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం చర్ల గర్ల్స్ హై స్కూల్ ని పీ వై ఎల్ యువజన సంఘం పీ డి ఎస్ యు విద్యార్థి సంగం సందర్శించారు .ఈ సందర్భగా వారు విద్యార్థినీలతో మాట్లాడగా గత నెల రోజులుగా గుడ్డు పెట్టడం లేదని అన్నంలో పురుగులు వస్తున్నాయని కూరలు పచ్చి పచ్చి వాసనా వస్తున్నాయని నీళ్ల చారు పోస్తున్నారని విద్యార్థినీలు ఆవేదన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా పి వై యల్ ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూ అన్నంలో పురుగులు వస్తున్న టీచర్స్ పట్టించుకోవడంలేదని విద్యార్థినీలు హెచ్ ఏం కి ఎన్నిసార్లు తెలియజేసిన కంప్లెంట్ చేసిన పట్టించుకోవడం



మిగతా 2 లో...

# కిన్నెరసాని మోడల్ క్రీడా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి

- జాతీయ స్థాయిలో పతాకాలు సాధించేందుకు కృషి చేయాలి
- విలువిద్య కోచ్ ను నియమించు కోవాలి



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 3, ప్రజా జ్యోతి:** పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ను ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన పాఠశాల తరగతులు, రికార్డులు, హాస్టల్ నిర్వహణ, భోజన సదుపాయాలు, క్రీడా శిక్షణ వంటి కీలక అంశాలను పరిశీలించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడిన ఆయన, పాఠ్యాంశాలు పూర్తయ్యాయా?, భోజనం మెనూ ప్రకారం అందుతుందా?,

మిగతా 2 లో...

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




(మొదటి పేజీ తరువాయి... )
సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపరింటెంట్ రంగ ప్రసాద్, పొలిటికల్ పార్టీ నోముల రమేష్ బిజెపి, లక్ష్మణ అగర్వాల్ కాంగ్రెస్ పార్టీ, హమ్ ఆప్ ది పార్టీ అవుటుపల్లి రాంబాబు, సిపిఎం పార్టీ ఎండి. సలీం ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల హైస్కూల్లో పురుగుల అన్నం



(మొదటి పేజీ తరువాయి... )
లేదని తక్షణమే గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎంపై పీ డి పై చర్యలు తీసుకోవాలని పి వై ఎల్ పి డి ఎస్ యు గా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు . ప్రభుత్వ పాఠశాలల్లో చేరండి బంగారు భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వాలు పాలకులు చెపుతున్నారు అని కానీ పాఠశాలలో చుస్తే పురుగుల అన్నం పెడుతున్నారు అని మెనూ ప్రకారం అసలు గుడ్లు పెట్టడం లేదు అని విద్యార్థినిలను మోసం చేస్తున్నారని తక్షణమే డీఈవో చర్యలు తీసుకోవాలని ఎంఈఓ పర్యవేక్షణలో లోపం ఉన్నదని ఆయన అన్నారు . విద్యార్థులకు మెనూ ప్రకారం గుడ్లు ఆకుకూరలు వారానికి మూడుసార్లు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం అని లేనియెడల విద్యార్థినీలను ఐక్యం చేసుకొని ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు .

## కూలిన తాత్కాలిక వంట షెడ్



(మొదటి పేజీ తరువాయి... )
ఉపయోగిస్తున్నారు. వంట సామగ్రి, బియ్యం, కూరగాయలు ,ఇతర సరుకులను తరగతి గదుల్లోనే నిల్వచేస్తున్నారు. వర్షాలు పడే రోజుల్లో వంట ప్రక్రియలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఈ ప్రమాదకర పరిస్థితులను పాఠశాల యాజమాన్యం , గ్రామస్థులు ఇప్పటికే పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల పరిస్థితి మరింత దుర్భరంగా మారింది.ఈరోజు జరిగిన ఘటనతో తక్షణమే స్థానిక శాసనసభ్యులు, మండల అభివృద్ధి అధికారులు స్పందించి, పాఠశాలలో శాశ్వత, సురక్షితమైన వంట షెడ్ నిర్మాణానికి అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు ,పాఠశాల యాజమాన్యం డిమాండ్ చేస్తున్నారు.

# దండకారణ్యంలో తూటాల మోత

(మొదటి పేజీ తరువాయి... )
బుధవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఈ సంఘటన ప్రారంభమైంది. దట్టమైన అడవులలో సెర్చ్ ఆపరేషన్ జరుగుతుండగా, నక్సలైట్లు అకస్మాత్తుగా బృందంపై కాల్పులు జరిపారు. భద్రతా దళాలు వెంటనే కాల్పులు జరుపగా సుమారు గంటసేపు జరిగిన ఎన్ కౌంటర్ లో 12 మంది నక్సలైట్లను భద్రతా బలగాలు హతమార్చాయి. భద్రతా దళాలు సంఘటన స్థలం నుండి 12 మంది నక్సలైట్ల మృతదేహాలను, పెద్ద మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. వీటిలో ఎస్ ఎల్ ఆర్ రైఫిల్స్, ఐ యెన్ ఎస్ ఏ ఎస్ రైఫిల్స్, 303 రైఫిల్స్ ఉన్నాయి. బలగాలు స్వాధీనం చేసుకున్న ఆయుధాలు ఎన్ కౌంటర్ లో పాల్గొన్న నక్సలైట్లు చాలా కాలంగా పెద్ద దాడులకు సిద్ధమవుతున్నారని స్పష్టంగా సూచిస్తున్నాయి అని భద్రతా అధికారులు నక్సలైట్ల సంఖ్య ఎక్కువగా ఉండవచ్చని కొందరు గాయపడిన స్థితిలో అడవిలోకి పారిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. చాలా సవాళ్లతో కూడిన పరిస్థితులలో భద్రతా దళాలు ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించాయని ఐజి సుందర్ రాజ్ పి. అన్నారు. అమరవీరులైన సైనికులకు నివాళులు అర్పిస్తూ, వారి త్యాగం వృధా కాదని మావోయిస్టు హింసకు వ్యతిరేకంగా ప్రచారం మరింత ముమ్మరం చేస్తామని ఆయన అన్నారు.బీజాపూర్ పోలీసు సూపరింటెండెంట్ జితేంద్ర యాదవ్ మాట్లాడుతూ





గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని ఆ ప్రాంతానికి అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. పారిపోతున్న నక్సలైట్ల దాక్కున్న ప్రదేశాలు ఆయుధాలను గుర్తించడానికి సైనికులు మొత్తం ప్రాంతాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు అని అడవిలో రక్తపు మరకలు కనిపించడంతో కొంత మంది నక్సలైట్లు తీవ్ర గాయాలతో తప్పించుకున్నారని సూచిస్తున్నందున మరణించిన నక్సలైట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఎన్ కౌంటర్ వార్త అందగానే, గంగలూర్ చుట్టుపక్కల గ్రామాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. భద్రతా దళాల ఆపరేషన్ సమయంలో గ్రామస్తులు అడవిలోకి వెళ్లకుండా ఉండాలని స్థానిక యంత్రాంగం అప్రమత్త హెచ్చరిక జారీ చేసింది. బస్తర్ డివిజన్ లో ఈ సంవత్సరం జరిగిన అతిపెద్ద ఎన్ కౌంటర్లలో ఇది ఒకటిగా పరిగణించబడుతుంది నక్సలైట్ ల వ్యతిరేక ప్రచారంలో ఇది ఒక పెద్ద విజయంగా అధికారులు భావిస్తున్నారు . అడవుల్లో నక్సలైట్ కార్యకలాపాలకు బలమైన ప్రతిస్పందన ఉంటుందని భద్రతా దళాలు స్పష్టం చేశాయి.

## సింగరేణిలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

♦ **ఆర్సిఓఏ క్లబ్ లో ఆటలా పోటీలు...**



**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 3 – ప్రజాజ్యోతి:** కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ ఆర్సిఓఏ క్లబ్ లో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ సంయుక్తముగా దివ్యాంగులకు ఆటల పోటీలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు, విశిష్ట అతిథిగా జనరల్ మేనేజర్ (పర్సనల్ ) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, గౌరవ అతిధిగా కొత్తగూడెం ఏరియా సేవా ప్రెసిడెంట్ జి.మధుర వాణి లు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ... సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ వ్యాప్తముగా నిర్వహించే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలలో భాగముగా కొత్తగూడెం, కార్పొరేట్ ఏరియాలు సంయుక్తముగా ఈ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నామని అన్నారు.సింగరేణి సంస్థ ప్రతీ ఏడాది ఈ వేడుకలకు ప్రత్యేకముగా బడ్జెట్ ను కేటాయిస్తున్నది అని తెలిపారు. "సురక్షితమైన సమగ్రమైన సమాజం లో దివ్యాంగులను భాగస్వామ్యం చేయటం" అనే నినాధం తో ఈ వేడుకలను నిర్వహించుకుంటున్నాం అని, వారి హక్కుల గురించి మరియు సమాజం లో వారిని కూడా భాగస్వామ్యం చేయటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని, దివ్యాంగులకు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లే అని వారి అభివృద్ది కి ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహాయాన్ని అందించాలని కోరారు. మంచిగా ఉన్న పిల్లలనే చూడటం కష్టంగా ఉన్న ఈ రోజులలో దివ్యాంగులైన పిల్లల కొరకు చాలా ఓపికగా సేవా దృక్పథంతో పాల్వంచలో దివ్యాంగుల కొరకు నిర్వహిస్తున్నటువంటి శాంతి వెల్ఫేర్ స్కూల్ నిర్వహకులను, గౌతమి దివ్యాంగుల స్కూల్ సిబ్బందిని అభినందించారు. అనంతరం దివ్యాంగులకు ఆటల పోటీలు మరియు సాంస్కృతిక పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం (ఏఐటియూసి) అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఏజిఎం(పర్సనల్ ) జివి మోహన్ రావు, డిజిఎం(పర్సనల్ ) బి.శివ కేశవ రావు, డివై. పిఎం లు జి.హరీష్, కే.సునిల్ కుమార్, సీనియర్ పిఓ లు ఎం.మురళి, ఎన్.సుజ్ఞాన్, శాంతి వెల్ఫేర్ డెఫ్ అండ్ డంబ్ ప్రిన్సిపల్ క్రిసోలైట్, గౌతమి దివ్యాంగుల స్కూల్ ప్రిన్సిపల్ గౌతమి, ఉపాధ్యాయులు, 40 మంది దివ్యాంగులు, సేవా కో–ఆర్డినేటర్ సిహెచ్. సాగర్, సింగరేణి సేవా సెక్రెటరీలు అనిత, సేవా సభ్యులు, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కిన్నెరసాని మోడల్ క్రీడా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి



(మొదటి పేజీ తరువాయి... )
క్రీడా అభ్యాసం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాల రిజిస్టర్లు, నిర్వహణ పత్రాలు పరిశీలించి హెచ్ఎంకు అవసరమైన సూచనలు చేశారు. క్రీడా మైదానాన్ని సందర్శించి విలువిద్య, ఆట సామగ్రిని పరిశీలించారు. ఈ ఏడాది ఎన్ని జాతీయస్థాయి పోటీలలో పాల్గొన్నారు?జాతీయ పతకాలు ఎందుకు సాధించడం లేదు?అని కోచ్ లను ప్రశ్నిస్తూ, ఈసారి తప్పకుండా జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలనే లక్ష్యంతో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.విలువిద్య కోచ్ లేరని తెలపడంతో, వెంటనే కొత్త కోచ్ ను నియమించడానికి లేదా నైపుణ్యం గల వ్యాయామ ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్ పై పంపేందుకు ఎటిడీవో చంద్రమోహన్, స్పోర్ట్స్ ఆఫీసర్ లకు ఆదేశాలు జారీ చేశారు.క్రీడలకు కావాల్సిన కొత్త సామగ్రి కోసం ప్రతిపాదనలు పంపితే, వాటిని పరిశీలించి నెలలోపే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల కాలనిర్ణయ పట్టికలో మార్పులు చేయాలని, ట్రెక్కింగ్ రోప్ ఏర్పాటు చేయాలని పలు సూచనలు చేశారు.హాస్టల్ నిర్వహణ, పాఠశాల మైదానం పరిశీలించిన సర్వేశ్వర్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేస్తూ, పాఠశాల సంబంధిత సమస్యలను లిఖిత పూర్వకంగా పంపితే వెంటనే పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎటిడీవో చంద్రమోహన్, హెచ్ఎం యన్. చందు, వార్డెన్, క్రీడా కోచ్ లు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐ హెచ్ ఐ పి పోర్టల్ లో సింద్రామిక్ సర్వే లైన్స్ కు సంబంధించి సిండ్రోములు వ్యాధుల వివరాలను నమోదు చేయాలి

- సిజేరియన్ శస్త్ర చికిత్సల శాతం తగ్గించే చర్యలు తీసుకోవాలి
- డిఎం అండ్ హెచ్ ఓ తుకారం రాథోడ్






**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 3, ప్రజా జ్యోతి:**జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నీ ఐ డి ఓ సి సమావేశ మందిరంలో ప్రైవేటు ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్ల వైద్య సిబ్బందికి ఐ హెచ్ ఐ పి పోర్టల్ వినియోగంపై బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ పాల్గొని మాట్లాడుతూ ఐ హెచ్ ఐ పి పోర్టల్లో సింద్రామిక్ సర్వైలెన్స్కు సంబంధించిన 22 సింద్రోములు, 33 వ్యాధుల వివరాలను ప్రతిరోజూ కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.సంబంధిత అన్ని ప్రైవేటు ఆరోగ్య సంస్థలు ఈ మార్గదర్శకాలను అమలు చేయాలనీ ఆదేశించారు.అదేవిధంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి సి పి ఎన్ డి టి యాక్ట్, ఎం టి పి యాక్ట్ ల అమలు విధానాలపై పూర్తి వివరాలు తెలియజేశారు.జిల్లాలో సిజేరియన్ శస్త్రచికిత్సల శాతం తగ్గించే చర్యలను తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జయలక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్– ఐడిఎస్పి డాక్టర్ పుల్లారెడ్డి, ఎపిడమాలజిస్ట్ ఇమ్మాన్యుయేల్, డిడిఎంఐడిఎస్పి శ్రీను, ఏ ఎం ఓ కుమారస్వామి, వివిధ ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్ల వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## నిస్వార్థంగా పనిచేసే వారికే ఓటెయ్యండి

- స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి)** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలనుకున్న వారికి మాత్రమే ఓటు వేయాలని భద్రాచలం స్వతంత్ర సర్పం చి అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ అన్నారు. చట్టం ప్రకారం డబ్బు పంచడం నేరంగా పరిగణించబడుతుందని, ఎవరైనా డబ్బులతో ఓటును కొనాలను చూస్తే చట్టపరమైన శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. నిస్వార్థంగా పనిచేసే వారికి ఓటుకు నోటు ఇవ్వాల్సిన అవసరం లేదని ఓటర్లంతా ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు. డబ్బులు పంచిన వ్యక్తి మరలా వడ్డీతో సహా డబ్బు లేని వసూలు చేసేందుకు ప్రయత్నిస్తారని పని చేసే వారికి పైసలు పంచల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. భద్రాచలం అభివృద్ధికి నోచుకోక ఇబ్బందులు ఎదుర్కొంటుందని, ప్రజలందరూ ఆలోచించి నిజాయితీగల వ్యక్తికి, సేవ చేసే వ్యక్తికి, భద్రాచలం అభివృద్ధికి పాటుపడే వ్యక్తికి మాత్రమే ఓటేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## సర్పంచ్ అభ్యర్థిగా విద్యావంతురాలు సోడే మహేశ్వరి



**సూరారం(టౌన్),డిసెంబర్ 3(ప్రజా జ్యోతి):**సూరారం గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి ఈసారి పట్టభద్రురాలు, ఉన్నత విద్యావంతురాలు మహేశ్వరి సోడే కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచారు.క్రోయా కమ్యూనిటీకి చెందిన మహేశ్వరి సోడే అన్ని వర్గాల మద్దతు కోరుతూ గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారాన్ని వేగవంతం చేశారు.బి.కాం,బి.ఎడ్ పట్టాలు సంపాదించిన మహేశ్వరి,పాత సూరారం గ్రామాన్ని స్మార్ట్ విలేజ్గా అభివృద్ధి చేయాలనే గట్టి సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.ప్రజల సమస్యలు తెలుసుకుంటూ,పరిష్కారాలకు కట్టుబడి పనిచేస్తానని హామీ ఇస్తూ, తనకు వస్తున్న అభూతపూర్వమైన ఆదరణతో గెలుపు దిశగా ధృఢంగా అడుగులు వేస్తున్నారు.ప్రచార శైలిలోనే కాదు,ఆత్మవిశ్వాసంలో కూడా ఇతర అభ్యర్థుల కంటే ముందంజలో ఉన్న మహేశ్వరి సోడే...గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, పర్యావరణ పరిరక్షణ,మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలను ప్రధాన ఎజెండాగా ప్రజలకు తెలియజేస్తూ నిరంతరం ప్రచారంలో పాల్గొంటున్నారు. గ్రామ అభివృద్ధికి విద్యావంతుల నాయకత్వం అవసరమన్న భావనతో యువత, మహిళలు సహా పలువురు ఆమెకు మద్దతు ప్రకటిస్తున్నారు.

## దివ్యాంగులను చులకనగా చూడవద్దు





**ఇల్లందు, డిసెంబర్ 3, ప్రజా జ్యోతి:**సమాజంలో దివ్యాంగులను చిన్న చూపు చూడవద్దని వారికి ప్రత్యేక చట్టాలు ఉన్నాయని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఇల్లందు కోర్టులో ఇల్లం దు మండలం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ చదువు, ఉద్యోగాల భర్తీ, పనిచేసే విషయంలో దివ్యాంగులకు సమాన హక్కులు ఉంటాయన్నారు. దివ్యాంగులకు ఉద్యోగ నోటిఫికేషన్ లలో కోట ఉంటుందని, సొంత తెలివితేటలతో ఏదైనా వ్యాపారాన్ని ప్రారంభించినట్లయితే తక్కువ వడ్డీతో బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల సేతు యాప్ అనే ప్రత్యేక యాప్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ యాప్ ద్వారా చదువుకున్న దివ్యాంగులు వారి సర్టిఫికెట్లు అప్లోడ్ చేసుకొని ఉద్యోగ నోటిఫికేషన్లు కోసం సులభంగా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. ఈ యాప్ గురించి అవగాహన లేని దివ్యాంగులు దగ్గర్ లో ఉన్న మీసేవ కేంద్రాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకునే వెసులు బాటు ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం జడ్జి చేతుల మీదుగా ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులను శాలువాతో సత్కరించి, వారికి పండ్లు ఫలాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపెల్లి ఉమామహేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్, జూనియర్, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రగుంట భవిత కేంద్రం సారథ్యంలో దివ్యాంగులకు ప్రత్యేక సత్కారం





**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 3, ప్రజా జ్యోతి:**అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భవిత కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి ఆనంద్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ ప్రియాంక ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనరికం వివాహాలు చేసుకోవడం వల్ల కొన్ని సందర్భాల్లో అవయవ లోపాలు ఎదురుకావచ్చని, దివ్యాంగులు అనేక రంగాల్లో అసాధారణ ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు.పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శంకర్ మహదేవన్ మాట్లాడుతూ స్టీఫెన్ హాకింగ్, నిక్ విచుచిక్, సీతా రామచంద్రన్ వంటి వ్యక్తులు తమ వికలాంగతను అధిగమించి ప్రపంచానికి స్ఫూర్తినిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.రెండు రోజుల పాటు నిర్వహించిన దివ్యాంగ క్రీడల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యాశాఖ అందించిన ప్రత్యేక అభ్యాసన కిట్లను కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ నిపుణురాలు డాక్టర్ కే. కుమారి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. వసుంధర, ఫిజికల్ డైరెక్టర్ లకవతు జయరాం, రిసోర్స్ పర్సన్ శ్రావణ్, సీఆర్పీ కె. శిరీష, ఉపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి సిపిఐ, బిఆర్ఎస్ నాయకులు



**ఇల్లెందు, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి:**ఇల్లందు సిపిఐ మండల శాఖ కార్యదర్శి వడ్ల శ్రీను, బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు వడ్డేపల్లి సురేష్ బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి అండగా ఉంటానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రజాపాలనకు ఆకర్షితులై అభివృద్ధి బాటలో నడవడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వడ్ల శ్రీను, సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, నాయకులు ఎట్టి హరికృష్ణ, పూనెం మధు, ధనసరి రాజు, గూడెల్లి ఉపేందర్, పాడెం సామ్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా మూడు నామినేషన్లు

**గుండాల. ప్రజా జ్యోతి 3.** మండలంలో మొదటి రోజు సర్పంచ్ అభ్యర్థులుగా మూడు నామినేషన్లు ఎన్నికల అధికారికి అందజేశారు బుధవారం గుండాల మండలంలోని గుండాల గ్రామపంచాయతీ కార్యాలయంలో గుండాల పంచాయతీ అభ్యర్థిగా మాస్ లైన్ నుండి ఈసం శంకర్ నామినేషన్ దాఖలు చేయగా రోల్లగడ్డ గ్రామ పంచాయతీ నుండి న్యూ డెమోక్రసీ అభ్యర్థిగా పూణెం విజయ నామినేషన్ దాఖలు చేశారు మామ కన్ను గ్రామపంచాయతీ కార్యాలయంలోముత్తాపురం గ్రామపంచాయతీ నుండి న్యూ డెమోక్రసీ అభ్యర్థిగా గొగ్గల సౌజన్య నామినేషన్ దాఖలు చేశారు ముత్తాపురం గ్రామపంచాయతీ నుండి న్యూ డెమోక్రసీ పార్టీ మూడు వార్డుల గాను నామినేషన్లు దాఖలు చేశారు.



## స్థానిక ఎన్నికల్లో టిడిపి పోటీ




**ఇల్లందు, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో టీడీపీ పోటీలో ఉంటుందని, ఇల్లందు మండలంలోని విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేస్తుందని టీడీపీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి తెలుగు దేశం పార్టీలో పని చేస్తున్న విద్యార్థి సంఘ నేత చాందావత్ రమేష్ బాబు సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడని, రమేష్ బాబు గత స్థానిక సంస్థ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తు పై పోటీ చేశాడన్నారు. విద్యావంతుడు, స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంటూ, విజయలక్ష్మి నగర్ ప్రజలకు అవసరాలు తీరుస్తూ, ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్నాడని తెలిపారు. ఓసీ నివాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకటించాలని, అదేవిధంగా స్థానికంగా ఉంటున్న ప్రజలకు వారి ఇళ్లకు స్థలాలను ప్రభుత్వం రెవెన్యూ ద్వారా ప్రజలకు పట్టాలు అందించాలని, ఓసి ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన రమేష్ బాబు మా అభ్యర్థిగా ప్రకటించి రామన్న ఎన్నికల్లో విజయలక్ష్మి నగర్ ప్రజల ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా చాందావత్ రమేష్ బాబు గెలుస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయితీలలో వార్డులో కూడా పోటీ చేస్తున్నామని, బాలాజీ నగర్ గ్రామ పంచాయితీ లో కూడా వార్డులలో పోటీ చేస్తున్నామని తెలిపారు.

## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో వైద్య శిబిరం



**టేకులపల్లి, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి:** మండలంలోని బద్దు తండాలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో స్థానిక సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ నేతృత్వంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య బృందం స్కూల్‌లో విద్యార్థులకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు, రక్తపరీక్షలు చేసి తగిన చికిత్సను అందించడం జరిగింది. అలాగే పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి ముఖ్య అంశాలపై విద్యార్థులకు ఆరోగ్య విద్యా బోధన చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ దినేష్ మాట్లాడుతూ యోగా, ధ్యానం, మైదానంలో ఆటలు వంటి శారీరక కార్యకలాపాలు విద్యార్థుల్లో వ్యాధి నిరోధక శక్తి పెంపుతో పాటు శారీరక–మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. తద్వారా చదువుల్లో మరింత రాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం స్కూల్ వంటశాల, డైనింగ్ హాల్‌ను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిశాంత్ కృష్ణవా, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ధరణి, ఏఎన్ఎం స్వప్న, స్టాఫ్ నర్స్ భవాని, ఇతర ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకాంతచారి వర్ధంతి



**బూర్గంపహాడ్, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి):** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు శ్రీకాంతచారి 16వ వర్ధంతిని బీసీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాయకులు ఘనంగా నిర్వహించారు. తొలుత బీసీ సంఘం మండల అధ్యక్షుడు దాసరి సాంబ శ్రీకాంతచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీకాంతచారి త్యాగాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ గుర్తుంచుకుంటారని, బీసీలకు న్యాయం జరిగేంతవరకు, 42శాతం రిజర్వేషన్ వచ్చేంతవరకు పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి కనకాచారి, జిల్లా ఉపాధ్యక్షులు మెండే చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి చీమలపాటి కోటేశ్వరరావు, నాయకులు కృష్ణ, నిదానపల్లి బాలకృష్ణ, ఆర్ఎంపీ వైద్యులు లక్ష్మణావు, సాయిరామ్, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్కౌట్స్ అండ్ గైడ్స్ జాంబోరిలో ఇల్లెందుకు పతకాలు





**ఇల్లెందు, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి:** పట్టణంలోని మార్గదర్శిని హైస్కూల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ జాంబొరిలో పతకాలు సాధించడం జరిగింది. నవంబర్ 23 నుండి 30 వరకు వారం రోజుల పాటు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలో జరిగిన భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ 19వ జాతీయ జంబోరి లో ఇల్లందు మార్గదర్శిని పాఠశాల నుండి తొమ్మిది మంది స్కౌట్స్, 6గురు గైడ్స్ తెలంగాణ రాష్ట్ర తరపున పాల్గొన్న వివిధ పాఠశాలలతోపాటు పాల్గొన్నారు. వీరికి పాఠశాల స్కౌట్ మాస్టర్ అజిత్ కుమార్ సారథ్యం వహించారు. ఈ జంబోరీలో దాదాపు 250 అంశాలలో వివిధ స్థాయిలలో పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో పాఠశాల నుండి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని బహుమతులు, సర్టిఫికెట్స్, ట్రోఫీలను గెలుపొందారని ప్రిన్సిపాల్ అర్వపల్లి రాధాకృష్ణ తెలిపారు. బుధవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో మార్గదర్శిని పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ జంబోరీ లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను, స్కౌట్ మాస్టర్ అజిత్ కుమార్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ మాట్లాడుతూ ఇల్లందు నుండి మొదటి సారి జాతీయ జంబోరీ కార్యక్రమానికి హాజరైన ఘనత మార్గదర్శిని పాఠశాలకు చెందుతుందన్నారు. అదేవిధంగా తమ మీద విశ్వాసాన్ని ఉంచి తమ పిల్లలను దాదాపు 15 రోజులు పాటు ఈ కార్యక్రమం కోసం ఉత్తర ప్రదేశ్ పంపించినందుకు తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యం వంటి విషయాలలో నైపుణ్యాలు పెంపొందించడానికి విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన డిఎస్పి

- నామినేషన్ ప్రక్రియలను సజావుగా సాగాలి
- అధికారులు అప్రమత్తంగా ఉండాల:జిల్లా సహాయ ఎన్నికల అధికారి బైరి మల్లీశ్వరి






**టేకులపల్లి, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి:** పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను ఇల్లందు డిఎస్పి చంద్రభాను, జిల్లా సహాయ ఎన్నికల అధికారి అండ్ ఎంపీడీవో బైరి మల్లీశ్వరి, సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై ఆలకుంట రాజేందర్ బుధవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం, టేకులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ పక్రియను సజావుగా చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ కేంద్రాలకు వచ్చిన వారిని మాత్రమే అనుమతించాలని, నామినేషన్ పత్రాలతో పాటు గెజిటెడ్ డిక్లరేషన్ సమర్పిస్తేనే అంగీకరించాలన్నారు. అదేవిధంగా నామినేషన్ వేసే అభ్యర్థులు సమన్వయంతో అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గణేష్ గాంధీ, ఆర్వోలు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లందులో నామినేషన్లు షురూ

**ఇల్లందు టౌన్, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి:** మూడవ విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా బుధవారం ఇల్లందు మండలంలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. మొదటి రోజు 9 మంది సర్పంచ్, 13 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కొమరారం గ్రామపంచాయతీలో అత్యధికంగా మూడు సర్పంచ్ అభ్యర్థులు, ఏడు వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా, పోచారం తండ గ్రామపంచాయతీలో రెండు సర్పంచ్ అభ్యర్థులు, 1 వార్డు అభ్యర్థి, ఇందిరానగర్ గ్రామపంచాయతీలో 1 సర్పంచ్ అభ్యర్థి, 2 వార్డు అభ్యర్థి, ధనియాలపాడు, మామిడిగూడెం, రొంపేడు గ్రామపంచాయతీలను ఒక్కొక్క సర్పంచ్ అభ్యర్థి నామినేషన్లు, బాలాజీ నగర్ తిలక్ నగర్ విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీలలో ఒక్కొక్క వార్డు అభ్యర్థి నామినేషన్లు దాఖలు చేశారని ఎంపీడీవో దన్ సింగ్ తెలిపారు.

## ఘనంగా ప్రత్యేక అవసరాల విద్యార్థుల (ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం)





**టేకులపల్లి, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి:** ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం (వరల్డ్ డిజేబుల్డ్ డే )ను బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రత్యేక ఐఎస్జిఎఫ్ అవసరాల పిల్లల పాఠశాలలో ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ( ఐఎస్జిఎఫ్) ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు బహుమతులు అందజేసి, విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు బోధన చేస్తున్న ఉపాధ్యాయులు, ఆయాలను ఘనంగా సన్మానించడం జరిగింది. టేకులపల్లి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) అజ్మీర జగన్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులను ప్రతి ఒక్కరు ఆదరించి వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలని, వారికి తోడ్పాటు ఇచ్చి వారికి సమాజంలో సమాన గౌరవంతో ముందుకు తీసుకెళ్లే విధంగా సహకరించాలని సూచించారు. విద్యాశాఖ పరంగా విభిన్న ప్రతిభావంతులు, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు ఎలాంటి అసంతృప్తికి లోను కాకుండా ప్రత్యేక అవసరాల పిల్లల ను పట్టుదలతో మానసిక స్థైర్యంతో పెంచి, ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సౌజన్యంతో వివిధ ఆటల పోటీల్లో విజేతలైన విభిన్న ప్రతిభావంతులకు, ప్రత్యేక అవసరాల పిల్లలకు ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. విద్యార్థులకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులను, ప్రత్యేక అవసరాల పిల్లలకు సేవ చేసే ఆయాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కంగల వెంకయ్య, ఎస్జిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసీం, జిల్లా అధ్యక్షుడు పి.రామకృష్ణారావు, కోశాధికారి సమ్మయ్య, జాయింట్ సెక్రటరీ కే. కళ్యాణి, ఎస్ జి ఎఫ్ ఉమెన్స్ గిల్డ్ ఫౌండర్ లోగాని జ్యోతిరాణి, ఎస్ జి ఎఫ్ ప్రతినిధులు చుంచు అంజమ్మ, సీహెచ్. శ్రీనివాసరావు, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ (ఐ ఈ ఆర్ పి) టీచర్లు రవీందర్ బాబు, నీరజాషారోన్, టేకులపల్లి ప్రభుత్వ హైస్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం. శ్రీనివాసరావు, కోయగూడెం ఆశ్రమ హైస్కూల్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం. నాగేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. కిషోర్ సింగ్,పి ఆర్ టి యు టేకులపల్లి మండల అధ్యక్షుడు మోతిలాల్, బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ఉమా, ఫిజియోథెరపిస్ట్ శ్రీదేవి, టీచర్లు నరేష్, వాలమ్మ, కమల, రంజితాదేవి, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మా , కేర్ టేకర్ లు జే. పద్మ, కమల, ఎండీఎం వర్కర్స్ సునీత, బీబ్లీ, కాంతి,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# కె టి పి ఎస్ 7 వ దశ నూతన కార్యవర్గం ఎన్నిక

- రీజినల్ అధ్యక్షులుగా జాలే కరుణాకర్ రెడ్డి
- ప్రధాన కార్యదర్శిగా ముత్యాల కోటేశ్వర రావు





**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 3, ప్రజా జ్యోతి**కేటీపీఎస్ ఏడవదశ రీజినల్ అధ్యక్షులుగా జాలే కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముత్యాల కోటేశ్వరరావు ఎన్నికయ్యారు, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327(ఐ ఎన్ టి యు సి) సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ ఆదేశాల మేరకు కేటిపిఎస్ 7th స్టేజ్ రీజినల్ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు, టీజీ జెన్కో అధ్యక్షులు పిన్నింటి మాధవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని తాత్కాలిక) వెల్లడించారు,రీజినల్ అధ్యక్షులుగా జాలే కరుణాకర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా ముత్యాల కోటేశ్వరరావు , కోశాధికారిగా కె జానీ , సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐనలా ప్రదీప్ ,చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పి ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ బి లెనిన్, ఆర్గనైజ్ సెక్రటరీ శ్రీశైలం తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని కెటిపిఎస్ 7 వ దశ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ బాబును కలిసి పరిచయమైన అనంతరం ఓ అండ్ ఎం, ఆర్టిషన్ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు , ఇందుకు స్పందించిన సి ఈ కార్మికుల సమస్యలను దశలవారీగా ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీజీ జెన్కో సెక్రెటరీ చిరు తాని సాయిబాబు , కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారావు , స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సాంబమూర్తి , జెన్కో వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, కేటీపీఎస్ 5 6 దశల రీజినల్ ప్రెసిడెంట్ డోలి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్ళపల్లి మండలంలో మూడో విడత నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం



**ఆళ్ళపల్లి. డిసెంబర్3. ప్రజాజ్యోతి**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆళ్ళపల్లి మండలంలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ బుధవారం నుంచి అధికారికంగా ప్రారంభమైంది. ఈ విషయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) డి. శ్రీను ఈ విడతలో మండలంలోని తొలిరోజు 12 సర్పంచ్ స్థానాలకు ఒక సర్పంచ్ నామ పత్రాన్ని సమర్పించారు.90 వార్డులకు గాను రెండు వార్డుల్లో నామినేషన్లు దాఖలు చేశారు ఎంపీడీఓ తెలిపారు.పోటీ చేయాలనుకునే అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నియమావళిని పాటించాలని, నిబంధనల మేరకు నామినేషన్లు దాఖలు చేయాలని ఆయన ప్రత్యేకంగా కోరారు.

## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

- అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు
- చర్లలో ఆరు వార్డులు ఏకగ్రీవం

**చర్ల, డిసెంబర్ 3(ప్రజా జ్యోతి ) :**చర్ల మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా బుధవారం నామినేషన్ల ఉపసంహరణ ముగిసింది. చర్ల మండలం వ్యాప్తంగా 465 వార్డు మెంబర్లకి ,133 పంచాయతీ సర్పంచ్ లకు గాను నామినేషన్ల ఉపసంహరణ ముగిసిన సందర్భగా అధికారులు పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ కి పోటీచేసిన అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. బిజెపి అభ్యర్థి ఎట్టి ఆమనికి ఫుట్బాల్ గుర్తును, బేతంచర్ల నర్సవేణికి బ్యాట్ గుర్తు ,కాంగ్రెస్ బల పరిచిన అభ్యర్థి పూజారి సామ్రాజ్యానికి పర్సు గుర్తును, బిఆర్ఎస్, సీపీఎం బలపరిచిన అభ్యర్థి సోయం కృష్ణవేణికి ఉంగరం గుర్తును, బీఎస్పీ బలపరిచిన అభ్యర్థి గుర్రాల దుర్గాభవానికి కత్తెర గుర్తును అధికారులు కేటాయించారు. చర్ల మండలంలో 16 వార్డులకు గాను ఆరు వార్డులు ఏకగ్రీవమయ్యాయి. ఒకటో వార్డు పాసికంట సంధ్య, నాలుగో వార్డ్ కేసరి నవీన, ఆరో వార్డు వేల్పుల శివ ,9వ వార్డు యాలం రమేష్, పదవ వార్డు ఎం శివప్రసాద్, 13వ వార్డుకు పొడుపుగంటి సమ్మక్కలు ఏకగ్రీవమయ్యారు.

## డీసీసీ అధ్యక్షురాలుగా నియామక పత్రం అందుకున్న దేవిప్రసన్న



**కొత్తగూడెం, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):**జిల్లాలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసే దిశగా అందరితో కలిసి కృషి చేస్తానని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ తదితర నేతలు ఈ సమావేశంలో పాల్గొ న్నారు. ఈ సమావేశంలో నూతనంగా నియమితులైన భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్నకు పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్, ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ లు నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవిప్రసన్న మాట్లాడుతు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ బలోపేతం, ఏఐసీసీ కార్యక్రమాల అమలు, రాష్ట్రవ్యాప్త కాంగ్రెస్ కార్యక్రమాలు తదితర కీలక అంశాలపై విస్తృత చర్చ చేసినట్టు తెలిపారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీని గ్రామ–మండల స్థాయిలో మరింత బలపరుచుకునే ప్రణాళికలను ఈ సమావేశంలో ఖరారు చేసినట్టు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కార్యక్రమాలు రూపొందించబోతున్నట్లు ఆమె తెలిపారు.

## ఎన్నికల శిక్షణా కేంద్రాలను పరిశీలించిన సాధారణ పరిశీలకులు వి.సర్వేశ్వర్ రెడ్డి

- ఎన్నికల ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష
- అధికారులు బాధ్యతతో వ్యవహరించాలన్న సూచనలు





**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 3(ప్రజా జ్యోతి):**గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల పర్యవేక్షణకు నియమితులైన సాధారణ పరిశీలకులు వి.సర్వేశ్వర్ రెడ్డి బుధవారం జిల్లాలోని పలు మండలాలను సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను విస్తృతంగా పరిశీలించారు.ఎన్నికల నిర్వహణలో ఎటువంటి లోపాలు చోటుచేసుకోకుండా అధికారులు అత్యంత జాగ్రత్తతో,బాధ్యతతో వ్యవహరించాలని ఆయన సూచించారు.ముందుగా ఆర్వోలు, ఏఆర్ఓలకు ఏర్పాటు చేసిన శిక్షణా కేంద్రాల పనితీరును పరిశీలించిన ఆయన,పాల్వంచ మండలంలోని అనుబోస్ కాలేజీలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొని శిక్షకులు అందిస్తున్న మార్గదర్శకాలు,శిక్షణ పాఠ్యాంశాలు, హాజరు రికార్డులను సమగ్రంగా పరిశీలించారు.అనంతరం బర్గంపహాడ్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,భద్రాచలం మండలంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన శిక్షణా కేంద్రాలను సందర్శించి నామినేషన్ ప్రక్రియ,కోడ్ ఆఫ్ కండక్ట్,పోలింగ్ రోజు చేపట్టాల్సిన బాధ్యతలపై శిక్షణ నాణ్యతను గుర్తించి సంతోషం వ్యక్తం చేశారు.శిక్షణా కేంద్రాల్లో మౌలిక వసతులు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొన్నారు. "గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైనవి. శిక్షణా దశలోనే విధానాలన్నింటిని పూర్తిగా అర్థం చేసుకుని తర్వాత క్షేత్రస్థాయిలో పనులు చేపట్టాలి.చిన్న తప్పిదం కూడా ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున ప్రతి చర్యలో అప్రమత్తత అవసరం" అని పరిశీలకులు వి.సర్వేశ్వర్ రెడ్డి అధికారులు,సిబ్బందికి సూచించారు.తదుపరి నామినేషన్ కేంద్రాలను కూడా పరిశీలించిన ఆయన, లక్ష్మీదేవిపల్లి మండలంలోని జీపీ లక్ష్మీదేవిపల్లి,జీపీ శ్రీనగర్ కాలనీ, సుజాత్‌నగర్ మండలంలోని జీపీ సీతంపేట బంజారా,జీపీ సర్వారం కేంద్రాలను సందర్శించి నామినేషన్ స్వీకరణ,రికార్డు నిర్వహణ,భద్రతా ఏర్పాట్లు,సిబ్బంది హాజరు,క్యూలైన్ వ్యవస్థ వంటి అంశాలను పరిశీలించారు.నిబంధనలకు అనుగుణంగా మొత్తం ప్రక్రియ కొనసాగించాలని స్పష్టం చేశారు.ప్రజలు స్వేచ్ఛగా,నిరభ్యంతరంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడానికి జిల్లా యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని పరిశీలకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యంగుల దినోత్సవ వేడుకలు

- దివ్యాంగులు అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలి
- మండల విద్యాధికారి మహంకాళి సత్యనారాయణ



**చంద్రుగొండ డిసెంబర్ 03 ప్రజా జ్యోతి :**దివ్యాంగులు అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని మండల విద్యాశాఖ అధికారి మహంకాళి సత్యనారాయణ అన్నారు. బుధవారం చంద్రుగొండ మండలంలోని పోకలగూడెం ప్రాథమిక పాఠశాలలో మండల ఐఈ కోఆర్డినేటర్ యస్ శుభాకర్, ప్రత్యేక ఉపాధ్యాయులు సిహెచ్ సురేష్, రంజిత్ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చంద్రుగొండ మండల విద్యాధికారి మహంకాళి సత్యనారాయణ, పాల్గొని మాట్లాడుతూ... దివ్యాంగ చిన్నారులు వారికి సంబంధించి ప్రభుత్వం అందించే అన్ని రకాల సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా భవితా కేంద్రంలో చిన్నారులు విద్యతో పాటు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగులు ఏ విషయం లోనూ తక్కువ కాదని, అందరితో సమానంగా అన్ని అవకాశాలు అందుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి క్రీడా పోటీల్లో పాల్గొని చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక హెచ్.ఎం. కాత్యాయిని, చంద్రుగొండ సిడిపిఓ సూపర్వైజర్ డి.రాణి, కాంప్లెక్స్ ఇంచార్జి హెచ్. యం. వాజీద్, పోకలగూడెం కాంప్లెక్స్ ఇంచార్జి హెచ్.యం నాగేశ్వరరావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామక్రిష్ణ, రమేష్, కోటేశ్వర రావు, శంకర్ లు, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరావు, ఫిజియోథెరపీ కన్సల్టెంట్ సుమయ తబస్సుమ్, పిటిఐ ఎర్రబాబు, ప్రీ స్కూల్ ఇన్స్ట్రక్టర్. శిరీష, దివ్యాంగ పిల్లలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే




**టేకులపల్లి, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి:**మండలంలోని బేతంపూడి గ్రామంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజకు బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టి ఆమనికి బాలు గుర్తు కేటాయింపు



**చర్ల , డిసెంబర్ 3(ప్రజా జ్యోతి ):** చర్ల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులకు గుర్తులు కేటాయించిన సందర్భంలో చర్ల బిజెపి మండల అధ్యక్షులు నూపా రమేష్ మాట్లాడుతూ బీజేపి పార్టీ బల పరిచినటువంటి సర్పంచ్ అధికార అభ్యర్థిగా ఎట్టి ఆమనీ ని అధిష్టానం నిర్ణయం మేరకు మనందరం కలిసికట్టుగా అత్యంత మెజారిటీతో గెలిపించాలి అని దేశం ధర్మం కోసం నిలబడే వారిని గెలిపించండి అని తాత్కాలిక ప్రయోజనం కోసం అడ్డదారిలో అధికారం కోసం కల్లబొల్లి మాటలు చెప్పే వారిని చూసి మోసపోకండి అని బీజేపి పార్టీ సర్పంచ్ అధికార అభ్యర్థిని ఎట్టి ఆమని ని అత్యంత మెజార్టీతో గెలిపించగలరని కోరుకుంటున్నాము అని ఎట్టి.ఆమని ఎన్నికల గుర్తుగా బాలు గుర్తును కేటాయించారు అని అన్నారు.

## శాంతియుత ఎన్నికల కోసం దమ్మపేట పోలీసుల అవగాహన కార్యక్రమం



**దమ్మపేట,డిసెంబరు 3,(ప్రజాజ్యోతి ):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అశ్వరావుపేట సీఐ నాగరాజు ,దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ఆద్వర్యంలో దమ్మపేట మండల పరిధిలో సంబంధిత అధికారుల పర్యవేక్షణలో అవగాహన కార్యక్రమాలు బుధవారం ఏర్పాటు చేసారు. ఈ క్రమంలో నాచారం,పెద్ద గొల్లగూడెం గ్రామ పంచాయతీల్లో రాజకీయ పార్టీల అభ్యర్థులు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో అశ్వరావుపేట సీఐ నాగరాజు ,దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పాటించాల్సిన నియమాలు, జాగ్రత్తలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి సమగ్రంగా వివరించారు. ఎన్నికల ప్రక్రియ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పూర్తిగా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అందరూ సహకరించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,పార్టీ నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాంతాచారి త్యాగం చిరస్మరణీయం ఎమ్మెల్యే జారె

- తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారికి ఎమ్మెల్యే జారె నివాళి





**దమ్మపేట,డిసెంబరు 3,(ప్రజాజ్యోతి ):** మలిదశ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం కేవలం 25 ఏళ్ల పసి వయస్సులోనే తమ ప్రాణాలను అర్పించి అమరుడైన కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ "తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో శ్రీకాంతాచారి చేసిన త్యాగం చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఆయనలాంటి వీరుల ధైర్యసాహసాలు, తెలంగాణ కోసం చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ గౌరవకారణం. వారి కలల తెలంగాణను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు.

# నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

- సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 3(ప్రజా జ్యోతి ):** భద్రాచలం గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సి.పి.ఎం. గోండ్వాన దండకారణ్య పార్టీ, ఆదివాసి జెఏసి మద్దతుతో బీర్ఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మానె రామకృష్ణ పోటీ లో ఉన్నారు.భద్రాచలం మహాపుణ్యక్షేత్రం లో మేజర్ గ్రామ పంచాయితీకి జరుగుతున్న ఎన్నికలు . తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా ఉన్న భద్రాచలం పట్టణాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్ది అభివృద్ధి పర్చాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో సీపీఎం పార్టీ, గోండ్వాన దండకారణ్య పార్టీ, ఆదివాసి జెఏసిల మద్దతుతో బీఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థిగా మానె రామకృష్ణ పోటీ చేస్తున్న తరుణంలో ప్రజలు వారి అమూల్యమైన ఓటు ఎన్నికల గుర్తు లేడి పర్సు పై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ ఎజార్టీతో గెలిపించగలరని మానే కోరుకున్నారు. అదేవిధంగా వార్డుల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్, సీపీఎం, జీడీపీ పార్టీ అభ్యర్థులను భారి మెజార్టీతో గెలిపించగలరని,తద్వార భద్రాచలం పట్టణ అభివృద్ధికి శ్రీకారం చుడతాం అని అన్నారు. ఈ సందర్భంగా మానే రామకృష్ణ మాట్లాడుతూ బీఆర్ఎస్, సీ.పీ.యం, జీడీపి, ఆదివాసి జెఏసి కూటమి మ్యానిఫెస్టో విడుదల చేశారు.భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం ఐదు విలీన గ్రామ పంచాయితీలను తెలంగాణలో కలపాలని గ్రామ పంచాయితీలో తీర్మణం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతాం అని, భద్రాచలం పట్టణం వరద ముంపు నుంచి రక్షణ కొరకు కరకట్ట ఎత్తు పెంచుతాం. స్లూయిస్ల మరమత్తులు చేయిస్తాం. అని, భద్రాచలం ఇసుక ర్యాంపు ద్వారా పట్టణ ప్రజలందరికి ఇసుకను తక్కువ ధరకు అందించి, ఇసుక కొరత లేకుండా చూడటం, పట్టంణలో డంపింగ్ యార్డ్ అధునాతన సౌకర్యలతో నిర్మాణం అని పట్టణం లోని శ్మాసన వాటికను ఆధునీకరిస్తాం. అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తు, వరదల సమయంలో శ్మాసన వాటికకు ప్రత్యమ్నాయం ఏర్పాట్లు చేస్తాం అని అన్నారు.పట్టణంలో మూడు ప్రాంతాలలో వారాంతపు సంతలను వేరు వేరు రోజులలో ఏర్పాటు చేస్తాం అని,పట్టణంలో అండర్ గ్రౌండ్, అంతర్గత డ్రైన్ల వ్యవస్థను ఏర్పాటు ప్రణాళిక తయారు చేస్తాం అని,పట్టణంలో నిర్మించిన ఇళ్ళకు ఇంటి పన్నులు వేసి గ్రామ పంచాయితీ అభివృద్ధి చేస్తాం అని అన్నారు.పట్టణం లో అసంపూర్తిగా ఉన్న అంబేద్కర్ కమ్యూనిటి భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తాం ,పట్టణంలో మారు మూల కాలనీలలో సైతం అంతర్గత రోడ్లు, డ్రైనేజిలు ఏర్పాటు చేస్తు, పాడైపోయిన రోడ్లుకు మరమత్తులు చేపిస్తాం. వీధి దీపాలను ఏర్పాటు చేస్తాం. పారిశుద్య మెరుగుదలకు సిబ్బందిని అదనంగా నియమిస్తాం అని, గత ప్రభుత్వం లో పట్టణంలో చర్ల, కూనవరం రోడ్లలలో శంకు స్థాపన చేసిన సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పూర్తి చేస్తామని,పట్టణంలో అన్ని కాలనీలకు తాగు నీరు అందించే ఏర్పాట్లు అలాగే రాజకీయాలకు అతీతంగా అందరిని కలుపుకొని పట్టణ అభివృద్ధికి కృషిచేస్తాం అని చదువుకున్న యువతకు నిపుణులచే స్థానిక గ్రంధాలయంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి వారికి ఉద్యోగ, ఉపాధి కల్పనకు ప్రోత్సహం అందజేస్తాం అని, అలాగేచర్ల రోడ్డులో మరో నూతన లైబ్రరీ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు చేయూత ఇస్తాం అని అన్నారు.విశ్రాంత ఉద్యోగ సంఘాలకు స్థలం, భవనం కేటాయింపుకై చర్యలు,గిరిజన హక్కులకు భంగం కలగకుండా, గిరిజనేతరులందరూ కూడ ప్రశాంతంగా జీవించేల పట్టణంలో సహృద్భావ వాతావరణం కల్పిస్తాం అని, డిసెంబర్ 16న జరిగే సర్పంచ్, వార్డు స్థాయి ఎన్నికల్లో గ్రామ ప్రజలందరూ తమ విలువైన లేడి పర్సు గుర్తుకి ఓటు వేసే అభివృద్ధిలో సహకారం అందించాలని మానే రామకృష్ణ కోరుకున్నారు.

## సర్పంచ్ నామినేషన్లు 107, వార్డు సభ్యుల నామినేషన్లు 52 ఆమోదం

- మండలంలో 2 సర్పంచులు,7 వార్డు ల నామినేషన్లు తిరస్కరణ



**అశ్వారావుపేట, డిసెంబర్ 03,ప్రజా జ్యోతి :** మండలంలో పంచాయతీ ఎన్నికల నామినేషన్ ల పరిశీలన కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. మండలంలో 27 పంచాయతీలకు మంగళవారం రాత్రి వరకు సాగిన నామినేషన్ల స్వీకరణలో 145 నామినేషన్లు పడ్డాయి. 234 వార్డులకుగాను 529 నామినేషన్లు వేశారు. ఇందులో సర్పంచుల బరిలో నిలిచిన అభ్యర్థులు పలుచోట్ల రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. రెండో సెట్ నామినేషన్ ను మినహాయిస్తే సర్పంచ్ పదవులకు 107, వార్డు సభ్యులకు 522 నామినేషన్లు ఎన్నికల అధికారులు ఆమో దం తెలిపారు. మండలంలోని ఊట్లపల్లి, నారంవారిగూడెం కాలనీ, జమ్మిగూడెం, తిరుమలకుంట, నందిపాడు, వినాయకపురం, కన్నాయిగూడెం, అనంతారం నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లో ఎన్నికల అధికారులు బుధవారం పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో వేదాంతపురం, కేసప్పగూడెంలో సర్పంచ్ పదవికి వేసిన రెండు నామినేషన్లను పలు కారణాలతో అధికారులు తిరస్కరించారు. కన్నాయిగూడెం 3వ వార్డు, బచ్చువారిగూడెం 7వ వార్డు, ఊట్లపల్లిలో 11వ వార్డు, కేసప్పగూడెంలో 3వ వార్డు, వేదాంతపురంలో 2,5,6 వార్డుకు వేసిన నామినేషన్లలో ఒక్కో నామినేషన్ తిరస్కరణకు గురైంది. మొత్తంగా సర్పంచికి సంబందించిన రెండు, వార్డులకు సంబందించి ఏడు మొత్తం 9 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. పలుచోట్ల వార్డులకు సంబందించి నామినేషన్లు తిరస్కరణకు గురికావటంతో ఆయా వార్డులు దాదాపు ఏకగ్రీవం అయినట్టే.

## డిసిసి అధ్యక్షురాలిని కలిసిన గోచికొండ శ్రీదేవి



**ఇల్లందు, డిసెంబర్ 3, ప్రజాజ్యోతి:** జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులైన తోట దేవి ప్రసన్నను బుధవారం మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి, మాజీ ఎంపీపీ మోకాళ్ల వెంకటమ్మ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని డిసిసి అధ్యక్షురాలు సూచించినట్లు గోచికొండ శ్రీదేవి తెలిపారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహణ

- దివ్యాంగులను ప్రోత్సహించాలి: యం.పి.డి.ఓ రవీందర్ రెడ్డి





**దమ్మపేట,డిసెంబరు 3,(ప్రజాజ్యోతి ):** దమ్మపేట మండలంలోని మండల వనరుల కేంద్రం (యం.ఆర్.సి )లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యం.పి.డి.ఓ రవీందర్ రెడ్డి ,మండల విద్యాశాఖ అధికారిణి లక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి యం.పి.డి.ఓ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, "దివ్యాంగులు సమాజంలో ఒక కీలక భాగం, వారికి ఉన్న ప్రత్యేక సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించడం మన అందరి బాధ్యత. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలను అమలు చేస్తోంది" అని పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారిణి లక్ష్మి మాట్లాడుతూ, "దివ్యాంగుల కోసం ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల ద్వారా పిల్లలు ధైర్యంగా ముందుకు సాగేందుకు తల్లిదండ్రులు నిరంతరం సహకరించాలి. ప్రతి కార్యక్రమంలో పిల్లల పాల్గొనడం వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది" అని సూచించారు.ఈ కార్యక్రమాన్ని మండలంలోని 377 స్పెషల్ ఎడ్యుకేటర్ల తరఫున కనకదుర్గ సమన్వయం చేయగా, రవికుమార్, పద్మ సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.కార్యక్రమంలో దివ్యాంగ బాలబాలికల కోసం రన్నింగ్, బాల్–ఇన్–బకెట్, చెయిర్స్ రేస్ వంటి క్రీడా పోటీలు నిర్వహించారు. అదనంగా పాటల పోటీలు, డాన్స్ ప్రోగ్రామ్‌లు నిర్వహించగా, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు ప్రదానం చేశారు. పిల్లలు ,తల్లిదండ్రుల కోసం స్నాక్స్, టీ ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా దుర్గారావు, సరస్వతి, దివ్య అనే ముగ్గురు దివ్యాంగులను ప్రత్యేకంగా సన్మానించారు. వారి ప్రతిభను అభినందిస్తూ అధికారులు ప్రోత్సాహక సందేశాలు అందించారు.